క్లుప్తంగా

పాఠశాల ఆకస్మిక తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో

నింద్ర: మండలంలోని కొత్త అరూరు ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో శ్రీధర్ రాజు తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు వివరాలు, పాఠ్యాంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వసతులను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం భోజన వసతులను అందేలా చూడాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారతీయ పురాతన శాస్త్రమే ధ్యానం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రమౌళి

పుత్తూరు: భారతీయ పురాతన శాస్త్రమే ధ్యానమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి తెలిపారు. కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధ్యానం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు క్రమంగా భారతీయ ప్రాచీన వైద్య విధానాన్ని గుర్తించడం సంతోషకరమన్నారు. ప్రాచీన వైద్య విధానంలో ధ్యానంకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నేటి స్పీడ్ యుగంలో ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుకావచ్చని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, తిరుమలయ్య, సరేష్‌బాబు, వెంకటకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో, ఎంపీడీవో

గంగాధర నెల్లూరు : మండలంలోని పెద్దకాల్వ గ్రామ సచివాలయాన్ని శనివారం చిత్తూరు డీపీవో సుధాకరరావు, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి తనిఖీ చేశారు. డీపీవో మాట్లాడుతూ పంచాయతీల్లో వున్న చెత్త సంపద కేంద్రాలను ఈ నెల 31లోగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. చెత్త సేకరణను పీఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి గురువారం వర్మీకంపోస్ట్, నిల్వ ఉన్న చెత్తను విక్రయించి ఆదాయాన్ని పంచాయతీ అకౌంట్లో జమ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కాల్వ పంచాయతీ సెక్రటరీ డి.కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న మహిమై దాస్, రెవరెండ్ ఆర్చ్ బిషప్ బెన్నీ

గంగాధర నెల్లూరు: ముందస్తు క్రిస్మస్‌ను పురస్కరించుకుని గంగాధరనెల్లూరులో శనివారం పాస్టర్ మహిమైదాస్ తన మహిమై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవరెండ్ ఆర్చ్ బిషప్ బెన్నీ, చిత్తూరు పాస్టర్ విజయ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



తాగునీటిని సరఫరా చేస్తున్న జెడ్పీటీసీ సుకుమార్, నాయకులు

వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు ఆది ఆంధ్రవాడలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు జెడ్పీటీసీ సుకుమార్ తెలిపారు. ఆయన శనివారం గ్రామంలో కొళాయిల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి కూడా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుణశేఖర్, కోఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ బండి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రోశిరెడ్డి, రైతు సేవా కేంద్రం చైర్మన్ కేశవులు, నాయకులు పొన్నయ్య, అమర్నాథ్ పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకుడికి తినిపిస్తున్న మాజీ మంత్రి రోజా



వెదురుకుప్పం: బాలికలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి కృపాలక్ష్మి, నేతలు





మాంగాడులో ..



శ్రీరంగరాజపురం: కేక్ కట్ చేస్తున్న కృపాలక్ష్మి, పార్టీ శ్రేణులు



నగరి: బాలింతలకు బ్రెడ్లు, పండ్లు అందజేస్తున్న మాజీ మంత్రి రోజా

పేదల గుండె ధైర్యం జగన్

నగరి : పేద ప్రజల గుండె ధైర్యం జగనన్న అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నగరి మండలం మాంగాడు గ్రామంలో ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండా ఎగుర వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో సీఎంగా జగనన్న 95 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చి పేదల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చారన్నారు. ఐదేళ్ల జగన్ పాలనకు, ఆరు నెలల కూటమి పాలనకు అప్పుడే ప్రజలు తేడా గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, జెడ్పీటీసీ సభ్యుడు గాంధీ, ఎంపీపీ భార్గవి, వైస్‌చైర్మన్లు, వైస్‌ఎంపీపీలు, పార్టీ మండల, మున్సిపల్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విజయపురం : మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బాలాజీ, గుణశేఖర్ రెడ్డి, ఆనందన్, రవినాయుడు, గోవర్ధన్‌నాయుడు, జిల్, శివరాజు, రమేష్, కుప్పయ్య, నార్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

వడమాలపేట మండలం బస్టాండ్ ఆవరణలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సుబ్రమణ్యం రెడ్డి, సురేష్‌రాజు, సుధీర్‌రెడ్డి, రమేష్‌రాజు, కర్ణాకర్ చౌదరి నందయ్య, సదాశివయ్య, చంద్రారెడ్డి, చిన్నబ్బ, లోకేష్‌రెడ్డి, ఉమాపతి, మాధవరాజు, అయ్యప్పరెడ్డి, రాంచంద్రారెడ్డి, వాసు భరత్, సుదర్శన్, చంద్ర, వేణు, రవిరెడ్డి, ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

నింద్ర: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో పలు పతకాలు రూపొందించిన ఘనత అయనే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభా, దుర్గాదేవి, కో-ఆప్షన్ సభ్యులు అనిల్, ఎంపీటీసీలు విజేష్, మండల నాయకులు వేణురాజు, బాబురెడ్డి, మునికృష్ణరెడ్డి, వీరయ్య, రమేష్, సంపత్, శివయ్య, గుణ, దామోదరం, సెల్వం, సత్యరాజ్, గుణ పాల్గొన్నారు.

కర్వరవేడు, కావునూరులో..

మండలంలోని కర్వరవేడు, కావునూరు గ్రామాల్లో కూడా పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ దినకరన్, చెంచమ్మ, సత్య, నవిన్, రమేష్, సునీల్ పాల్గొన్నారు.

చౌటూరు గ్రామంలో..

పుత్తూరు పట్టణ పరిధిలోని చౌటూరు గ్రామంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, వెంకటేశులు, మూర్తి, కృష్ణారెడ్డి, బాబు, గ్రామస్తులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

దళితుల ఆత్మబంధువు జగనన్న

గంగాధర నెల్లూరు/వెదురుకుప్పం/శ్రీరంగరాజపురం/పెనుమూరు(కార్వేటినగరం)/పాలసముద్రం : దళితుల ఆత్మబంధువు మాజీ ముఖ్యమంత్రి జగనన్న అని వైఎస్సార్ సీపీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి తెలిపారు. జీడీనెల్లూరు, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ఆమె పాల్గొని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. బీఆర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 400 మందికి అన్నదానం చేశారు.

- వెదురుకుప్పం మండలంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బాలికల వసతి గృహంలో 50 మంది బాలికలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. వెదురుకుప్పం, పాతగుంట, మొరవ, ఆళ్లమడుగు, సుందరాంగిణిపల్లె, పచ్చికాపల్లం, అడపాలబైలు గ్రామాల్లో భారీగా కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. చింతలగుంట దళితవాడలో యువత పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. బుచ్చిరెడ్డికండ్రిగలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవరాజులు రెడ్డి ఆధ్వర్యంలో 300 మందికి అన్నదానం చేశారు. ధర్మాచెరువులో జెడ్పీటీసీ సుకుమార్, గంటావారిపల్లెలో ఎంపీపీ నాగరాణి, యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బండి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండిహేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, ఎంపీటీసీలు మునిచంద్రారెడ్డి, గుణశేఖర్, భాస్కర్, రమణమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు శిల్ప, భువనేశ్వరి, భారతి, యువత మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, నాయకులు నరేష్ రెడ్డి, పురందర్‌రెడ్డి, విజయభాస్కర్, దేవరాజులురెడ్డి, బొజ్జారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.
- శ్రీరంగరాజపురం మండలంలో పెద్ద ఎత్తున జగనన్న జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మణి, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గురువారెడ్డి, మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, విజయబాబు, జనార్ధన్, కుప్పయ్య, మణి, కాలప్ప, మహేష్, దిలీప్‌రెడ్డి, భూపతిరెడ్డి, హరిరెడ్డి, డిల్లెయ్య, బాబు, సుధ, మార్కొండయ్య, డిసెంబర్‌శెట్టి, ఉమాపతి, అమృతరాజ్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.
- పెనుమూరు(కార్వేటినగరం): మండల కేంద్రమైన పెనుమూరులో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం దయాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కలవకుంట యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్‌రెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి, మాజీ మండల కన్వీనర్ సురేష్‌రెడ్డి, గోవిందరెడ్డి, చక్రవర్తినాయుడు, దూదిమోహన్, రామచంద్ర భూపతి, గిరిధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, కండిగ మధు, కిరణ్‌రెడ్డి, సుభాషిణి పాల్గొన్నారు.
- పాలసముద్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, జెడ్పీటీసీ అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, పుష్ప, మాజీ జెడ్పీటీసీ విజయసుందరరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ గోవిందరాజులు, లిఖిత, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, అనురేఖ, అయ్యప్ప, శోభ, పుత్తూరు కేశవరెడ్డి, కుట్టి, పోలయ్య, వేణు, పయణి, గోపాల్, త్యాగరాజ్, రవిరెడ్డి, వెంకటేస్, షణ్ముగరెడ్డి, నరసరాజు, పద్మనాభనాయుడు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగనన్న



అన్నదానం చేస్తున్న కుమారస్వామిరెడ్డి

పుత్తూరు: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి ముందుగా డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జగనన్న పేరిట కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈశ్వరాలయం వద్ద పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్‌మొదలి, మనోహర్‌రెడ్డి, గోవిందస్వామిరెడ్డి, మునయ్య, మోహన్‌రెడ్డి, ఏకాంబరం, ప్రసాద్, భాస్కర్‌యాదవ్, మునిరత్నం, శివ, చిన్నా, ఉదయ్, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.









నగరి : అన్నదానం చేస్తున్న మాజీ మంత్రి ఆర్కేరోజా, వెదురుకుప్పం: చింతలగుంటలో అన్నదానం చేస్తున్న నేతలు, విజయపురం : కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్న అభిమానులు, పెనుమూరులో కేక్ కట్ చేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్‌రెడ్డి











పాలసముద్రం : అన్నదానం చేస్తున్న కృపాలక్ష్మి, నాయకులు, కేక్ కట్ చేస్తున్న కృపాలక్ష్మి, నాయకులు, నింద్ర: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు, చౌటూరు గ్రామంలో కేక్ కట్ చేస్తున్న గ్రామస్తులు, వడమాలపేట : అన్నదానం చేస్తున్న నాయకులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



మేయర్ శిరీషను కలిసి సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెదురుకుప్పం : ఎవరూ అధైర్య పడొద్దని, ప్రతి కార్యకర్తకూ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శిరీష తెలిపారు. వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లె సర్పంచ్ గోవిందయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ శనివారం తిరుపతిలో మేయర్ శిరీషను కలిశారు. మండలంలో రాజకీయ పరిస్థితులను వివరించారు. కూటమి నేతల అక్రమాలను తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అఘాయిత్యాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. భవిష్యత్ మనదేనని, మనోధైర్యాన్ని కోల్పోకుండా పార్టీకి అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను సన్నద్ధం చేయాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి అందరికీ అందుబాటులో ఉండి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తారని స్పష్టం చేశారు.

ఇంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద

వెదురుకుప్పం : మండలంలోని చవటగుంట డాక్టర్ వైఎస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా డీఆర్‌డీఏ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాలిక ఇంటర్న్‌షిప్‌లపై అవగాహన కల్పించారు. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలోని వివిధ కంపెనీలకు సంబంధించి హెచ్ ఆర్ శంకర్, స్కిల్ డెవలప్‌మెంట్ డీఆర్‌డీఏ కృష్ణయ్య ఆధ్వర్యంలో వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, ఎంపిక ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఇంటర్న్‌షిప్‌ల ప్రాముఖ్యత, అవసరమైన నైపుణ్యాలు, ప్రవర్తన, నియమాలు అంవటి అంశాలపై చైతన్యం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వెంకటేశ్, జేకేసీ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, అధ్యాపకులు భరణినాథ్, శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

నగరి : రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. రక్తదాతలకు సిద్ధం చేసిన టీషర్టులను ఆవిష్కరించారు. 30 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి నగరి లయన్స్ క్లబ్ వారు టీ షర్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ చేయాలన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రామంలో వైస్ ప్రిన్సిపల్ భాస్కర్‌రాజు, ఎన్‌సీసీ ఆఫీసర్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గోపి, అధ్యాపకులు అరుణకుమారి, సుబ్రమణ్యం, రామానుజులు, నగరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజరాజేశ్వరి, ఉపాధ్యక్షులు డాక్టర్ మంజుల, డైరెక్టర్లు ప్రభాకర్‌రాజు, రవిబాబు, హరిప్రసాద్‌వర్మ, సభ్యులు మోహన్, మహ్మద్ షఫీ, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం

గంగాధర నెల్లూరు : మండలంలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం బాలగంగనపల్లి పంచాయతీ వెట్కూరుపల్లి, నాగూరుపల్లిలోని జగనన్న కాలనీల్లో పర్యటించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. పెండింగ్‌లో వున్న ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు. నాగూరుపల్లిలో వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో బాలగంగనపల్లి పంచాయతీ సెక్రటరీ శివయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కార్వేటినగరం : మండలంలోని డీఎం పురం ఉన్నత పాఠశాల, లక్ష్మీనరసింహా పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎం కేశవులు, కరస్పాండెంట్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలు గణితంపై మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ త్యాగరాజు, ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతి, సుబ్రమణ్యంరెడ్డి, డిల్లీబాబు, చిన్నయ్యశెట్టి, తిరుమలరాజు, రాములు, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



పాఠశాలలో గణిత నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థి